
# జనవాహిని

ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :94 సోమవారం 29 , జనవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


## 1947 నుంచి ఇప్పటి వరకూ

# బడ్జెట్‌లో మార్పులు



హైదరాబాద్‌జనవరి28

1947 ఆగస్టు 15న మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అప్పుడే దేశ విభజన సమస్యలతో రెండు వర్గాల ప్రజల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ ఘర్షణల మధ్య 1947 నవంబర్ 26న తొలి బడ్జెట్‌ను మొదటి ఆర్థిక మంత్రి డాక్టర్ ఆర్కే షణ్ముగం షెట్టార్ ప్రవేశ పెట్టారు. నాటి నుంచి 1948 మార్చి 31 వరకు కేవలం నాలుగు నెలలకు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనా రూ.171.15 కోట్లు. అంచనా ద్రవ్యలోటు రూ.24.59 కోట్లు. అంతకుముందు తాత్కాలిక ప్రభుత్వంలో సభ్యుడిగా ఉన్న లియాఖత్ అలీఖాన్ 1947-48 బడ్జెట్ సమర్పించారు.

### స్వాతంత్ర్యం రాకముందు ఇలా

ఈస్టిండియా కంపెనీ నుంచి బ్రిటన్ రాజరికానికి 1858 ఏప్రిల్ ఏడో తేదీన బదిలీ అయ్యింది. తర్వాత రెండేండ్లకు 1860 ఏప్రిల్ ఏడో తేదీన భారత్ తొలి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశ పెట్టారు.

## కాంగ్రెస్‌లో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

హైదరాబాద్‌జనవరి



సీఎం రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన ఆయన.. దాదాపు అరగంట పాటు రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. దీంతో ప్రకాశ్ గౌడ్ పార్టీ మారబోతున్నట్టు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రకాశ్ గౌడ్.. తాను కాంగ్రెస్‌లో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రిని కలవడంలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని ప్రకాశ్ గౌడ్ తెలిపారు. తన నియోజకవర్గంలోని భూసమస్యలను పరిష్కరించాలని కోరేందుకు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. తన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.

# మరీ ఇంత నిర్లక్ష్యమా?

రోడ్డు పనులు పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా?

కేంద్రం నిధులన్నీ ఇచ్చినా ఎందుకు పూర్తి చేయలేకపోయారు?

కాంట్రాక్టు పనులన్నీ సిండికేట్ గా మారి కొందరే చేస్తూ సతాయిస్తారా?

కేంద్రం నిధులిస్తే బిల్లులివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం సతాయిస్తే ఎందుకు చెప్పలేదు?

అధికారులూ .సకాలంలో పనులు పూర్తి చేయకుంటే మీరెందుకు చర్యలు తీసుకోలేదు?

బీఆర్ఎస్ నేతలకు భయపడి మౌనంగా ఉండటంవల్లే ఈ దుస్థితి

అధికారులు, కాంట్రాక్టర్లపై బండి సంజయ్ ఆగ్రహం

మార్చిలోపు శనిగరం - కోహెడ రహదారి పనులను పూర్తి చేయాల్సిందేనని ఆదేశం

లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరిక




## కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకం

### - ఎమ్మెల్సీ కవిత

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హక్కుల కోసం మధ్య ప్రదేశ్ లో పోరాటాన్ని మొదలుపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మధ్య ప్రదేశ్ లోని దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన ' పీడిత్ అధికార్ యాత్ర' (%ూఅసఊ చూస్త్రఅఝతీ ఖీతీఝ%) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ మాదిరి పట్టుదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు సీఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని, ముఖ్యంగా రైతుల కోసం కేసీఆర్ చేసినన్ని కార్యక్రమాలు ఎవరూ చేయలేదని చెప్పారు. తెలంగాణను సీఎం కేసీఆర్ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి దాదాపు 30 లక్షల మందికి ఉద్యోగాలు కలిగేలా చేశారని గుర్తు చేశారు.

## తొమ్మిదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం చేసిన

# నితీశ్ కుమార్..



జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్‌కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్.. మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. నితీశ్‌తో పాటు మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకరం చేశారు.

జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఇద్దరు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌదరి, విజయేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకరం చేశారు. డిప్యూటీ సీఎంలుగా బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి సంతోశ్‌కుమార్, సుమన్ మంత్రులుగా ప్రమాణం చేశారు. స్వతంత్ర ఎమ్మెల్యే డాక్టర్ ప్రేమ్‌కుమార్ కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా మారింది. ఆర్జేడీ నుంచి 79 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో వైపు 78 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ రెండో అతిపెద్ద పార్టీగా ఉంది. జేడీయూకు కేవలం 45 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 122 సీట్లు కావాలి. ఈ లెక్కన ఆర్జేడీకి ఇంకా 43 మంది సభ్యులు అవసరం. జేడీయూ-బీజేపీ కలిస్తే వారి కూటమికి 123 మంది ఎమ్మెల్యేల బలం లభిస్తుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సరిపోతోంది. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు జేడీయూకు మద్దతు తెలపడంతో నితీశ్ కుమార్ నేతృత్వంలో జేడీయూ-బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది.

బిహార్‌లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న హైడ్రామాకు తెరపడింది. ఉత్కంఠల నడుమ

## గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే

# రాష్ట్ర అభివృద్ధి

వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీల, హెల్త్ సబ్ సెంటర్ ల ప్రారంభోత్సవాలు, సీసీ రోడ్లు, శంకుస్థాపనలు చేసిన మంత్రి సర్పంచుల పదవీకాలం ఈనెల 31 న ముగుస్తుంది

ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ఆదివారం చిగురుమాడి మండలంలో పలు గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవాలు, సీసీ రోడ్లకు, పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపలు చేశారు. సీతారాంపూర్ గ్రామంలో రూ 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించి అనంతరం రూ 5కోట్ల వ్యయంతో సీతారాంపూర్ నుండి పర్లపల్లి వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు, రూ 1.60 కోట్లతో రామంచ నుండి ముదిమాణిక్యం వరకు నిర్మించబోయే పంచాయతి రాజ్ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ 20 లక్షల రూపాయల వ్యయంతో గునుకుల పల్లె గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాని కీ ప్రారంభోత్సవం, ఇందుర్తి నుండి ఓబులాపూర్ వరకురూ కోటి 60 లక్షలతో నిర్మించబోయే రోడ్డు పనులకు శంకుస్థాపన, చిన్న మూల్కనూరులో రూ 5 లక్షలతో నిర్మించనున్న యాదవ సంఘ భవనానికి శంకుస్థాపన, ఇందుర్తి గ్రామంలో పల్లె దవాఖాన భవనమును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, గత5 సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పడ్డ కష్టానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సర్పంచ్ ఎన్ని ఇబ్బందులు ఉన్నా గ్రామాన్ని పట్టుకొని అభివృద్ధి లక్ష్యంగా పని చేశారన్నారు. వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటమని మంత్రి తెలిపారు. ఏ బంధువులు ఉన్నా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ఆర్డిఓ మహేశ్వర్, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపీపీ కె వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్రావు, పంచాయతీ రాజ్ డి ఈఈ రవి ప్రసాద్, తాహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు ప్రతినిధులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేడీ(యూ)-బీజేపీ సర్కార్ ఏడాదిలోపే

# కుప్పకూలుతుంది



బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరేందుకు సీఎం నితీష్ కుమార్ రాజీనామా చేసిన అనంతరం రాజకీయ పరిణామాలపై వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్పందించారు. బిహార్‌లో జేడీ(యూ)-బీజేపీ కూటమి ఎక్కువ కాలం కొనసాగలేదని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు. ఈ కూటమి 2025లో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల వరకూ నిలవబోదని తేల్చిచెప్పారు.

జేడీ(యూ)-బీజేపీ ప్రభుత్వం ఏడాది అంతకంటే తక్కువ కాలమే అధికారంలో ఉంటుందని అన్నారు. ఈ విషయం తాను రాసిస్తానని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన ఆరు నెలల తర్వాత మార్పు జరుగుతుందని అన్నారు. ఇక నితీష్ కుమార్ ఆదివారం సాయంత్రం 5 గంటలకు బిహార్ సీఎంగా తొమ్మిదో సారి ప్రమాణ స్వీకారం చేశారు. నితీష్‌తో పాటు బీజేపీకి చెందిన ఇద్దరు డిప్యూటీ సీఎంలు సమ్రాట్ చౌధురి, విజయ్ సిన్హాతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.మహాకూటమి సంకీర్ణ ప్రభుత్వంలో పరిస్థితులు సవ్యంగా లేనందునే తాను కూటమి నుంచి వైదొలగుతున్నానని నితీష్ కుమార్ చెప్పుకొచ్చారు. పార్టీ కార్యకర్తలు సహా ప్రతి ఒక్కరి సలహాలకు అనుగుణంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు రాజీనామా పత్రాన్ని సమర్పించిన అనంతరం నితీష్ కుమార్ విలేకరులతో మాట్లాడారు.



## సుప్రీంకోర్టు వజ్రోత్సవాలు..

### ప్రారంభించిన ప్రధాని మోదీ

సుప్రీంకోర్టు ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నారు. ఇవాళ (ఆదివారం) ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ ఈ వజ్రోత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ వెబ్‌సైట్‌తో దేశ పౌరులకు సుప్రీంకోర్టుకు సంబంధించిన డిజిటల్ నివేదికలు, తీర్పులు అందుబాటులోకి రానున్నాయి. భారత సర్వోన్నత న్యాయస్థానం 1950 జనవరి 28న ప్రారంభమైంది. నేటికి సరిగ్గా 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఇప్పుడు వజ్రోత్సవాలు జరుపుకుంటోంది. దేశంలో ప్రాథమిక హక్కులను కాపాడటంలో సుప్రీం కీలకపాత్ర పోషిస్తోంది. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న చట్టాలను సైతం సుప్రీంకోర్టు పరిశీలిస్తుంది.

## రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష : హరీశ్‌రావు

రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# మోసం చేసిన ఫేస్ బుక్

**- రూ.1లక్ష 60 వేలు మాయం**
**- పెద్దేముల్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి**
**- వివరాలు వెల్లడించిన పెద్దేముల్ ఎస్సై**




**తాండూరు జనవరి 28 జనవాహిని ప్రతినిధి:-** సోషల్ మీడియాను నమ్మితే మొదటికే మోసం చేసింది. ఫేస్‌బుక్‌లో వచ్చిన ఓ అడ్వటైజ్‌మెంట్‌తో ఇద్దరూ వ్యక్తులను నట్టేట ముంచింది. పోలీస్ లు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నపాటి వ్యాపారంతో కాలం వెల్లడిస్తున్న ఆ ఇద్దరికి శాపంగా మారి ఆన్‌లైన్ మోసంతో యువకులు రూ.1లక్షా 60 వేల నగదును పోగొట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటు చేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మారేపల్లితండాకు చెందిన బి.ప్రవీణ్ కుమార్, మంచన్పల్లితండాకు చెందిన శ్రీనులు తమ వ్యాపారం కోసం నెలరోజుల క్రితం రూ.22 లక్షలతో డీజే సౌండ్ సిస్టమ్ ను కొన్నారు. విద్యుత్ సరఫరా లేకుండానే జనరేటర్ సహాయంతో డీజేను నడపడానికి అవసరం ఉండగా ఫేస్ బుక్‌లో కనిపించిన అడ్వటైజ్ మెంట్ లో కేవలం రూ. లక్షా90వేలకు మహారాష్ట్రలోని పుణెలో లభిస్తుందని అడ్వటైజ్‌మెంట్‌ను చూసిన ఆ యువకులు అందులో ఉన్న సెల్ ఫోన్ నంబర్ 9832264197కు కాల్ చేశారు. పుణెకు చెందిన మనీష్, రమాకాంత్ దుర్వే అనే పేరుతో ఉన్న వ్యక్తితో సంప్రదించి జనరేటర్ ను రూ.లక్షా 80వేలకు ఆన్ లైన్ లోనే ఇరువురు బేరం కుదుర్చుకున్నారు. మొదటగా రూ.5వేలు, తదుపరి రూ 10వేలు, రూ 20వేలు, రూ 10వేలు, రూ 23వేలు,రూ 18వేలు, రూ 10వేలు,రూ 30వేలు ఇలా పలుమార్లు మొత్తం రూ. లక్షా60వేలను మనీష్, రమాకాంత్ దుర్వే పేరిటి ఉన్న సెల్ నంబర్లకు ఫోన్పే, గూగుల్ పేల ద్వారా అమౌంట్ ను బదిలీ చేశారు. జనరేటర్ ఓ ప్రైవేట్ వాహనంలో పంపిస్తున్నామని, వాహనం బయలుదేరిందని, రెండు రోజుల్లో మీ వద్దకు వస్తుందని శ్రీను, ప్రవీణ్‌లను నమ్మించాడు. అప్పటికే అనుమానం రావడంతో ప్రవీణ్, శ్రీనులు తమ బంధువుల సహకారంతో పుణెలో ఉన్న సదరు వ్యక్తిని పంపించి విచారణ చేయించారు. దీంతో అక్కడ జనరేటర్ షాపు లేదు, జనరేటర్ లేదు, కేవలం రింగ్ రోడ్డు మాత్రమే ఉందని బంధువులు గుర్తించారు. మళ్లీ మనీష్ రమాకాంత్ దుర్వేకు ఫోన్ చేయగా ఈనెల 26వ తేదీ మిగతా డబ్బులు పంపించండి.. జనరేటర్ను పంపిస్తాం వద్దంటే మీ డబ్బులు మీకు ఇస్తామని మళ్లీ నమ్మించారు . దీంతో తాము మోస పోయామని గ్రహించిన యువకులు. స్థానిక పోలీసుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. 1930 కు ఫోన్ చేయగా ఇట్టి విషయాన్ని నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.



## నేడు హుస్నాబాద్ నియోజక వర్గంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పర్యటన వివరాలు.



**కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు)** ఉదయం 8.30 గం.లకు సైదాపూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభిస్తారు. ఉదయం 9.45 గం.లకు సైదా పూర్ మండలం గొడిష్యాల గ్రామం నుండి గుజ్జుల పల్లె వరకు నిర్మించ బోయే పంచాయతీ రాజ్ రోడ్డుకు శంఖుస్థాపన చేస్తారు. ఉదయం 10.50 గం.లకు భీమ దేవరపల్లి మండలం ముల్క నూరు లో పల్లె దవాఖానా ను ప్రారంభిస్తారు. ఉదయం 11.15 గం.లకు భీమ దేవరపల్లి మండలం లో బోల్లోనిపల్లె నుండి గట్ల నర్సింగా పూర్ వరకు నిర్మించ బోయే పంచాయితీ రాజ్ రోడ్డు కు శంఖుస్థాపన చేస్తారు.ఉదయం 11.35 గం.లకు భీమ దేవరపల్లి మండలం నీ గట్ల నర్సింగా పూర్ లో నిర్మించ బోయే గ్రామ పంచాయితీ భవనానికి శంఖుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 12.00 గం.లకు భీమ దేవరపల్లి మండలం చంటాయపల్లి వరకు నిర్మించ బోయే పంచాయితీ రాజ్ రోడ్డు కు శంఖుస్థాపన చేస్తారుమధ్యాహ్నం 12.30 గం.లకు భీమ దేవరపల్లి మండలం రసూల్ పల్లి లో నిర్మించ బోయే గ్రామ పంచాయితీ భవనానికి శంఖుస్థాపన చేస్తారుమధ్యాహ్నం 12.40 గం.లకు భీమ దేవరపల్లి మండలం మల్లారం గ్రామం లో నిర్మించ బోయే గ్రామ పంచాయితీ భవనానికి శంఖుస్థాపన చేస్తారుమధ్యాహ్నం 2.00 గం.లకు అక్కన్న పేట్ మండల కేంద్రం లో వాటర్ ట్యాకు ను ప్రారంభిస్తారుమధ్యాహ్నం 2.20 గం.లకు అక్కన్న పేట్ మండలం లో పల్లె దవాఖాన వాటర్ ను ప్రారంభిస్తారుమధ్యాహ్నం 2.50 గం.లకు అక్కన్న పేట్ మండలం రేగొండ లో వాటర్ ట్యాకు ను ప్రారంభిస్తారుమధ్యాహ్నం 3.10 గం.లకు అక్కన్న పేట్ మండలం జనగాం లో వాటర్ ట్యాకు ను ప్రారంభిస్తారుమధ్యాహ్నం 3.30 గం.లకు అక్కన్న పేట్ మండలం అంతక్క పేట్ లో ఐకెపి భవనాన్ని ప్రారంభిస్తారుమధ్యాహ్నం 4.00 గం.లకు అక్కన్న పేట్ మండలం అంతక్క పేట్ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభిస్తారుమధ్యాహ్నం 4.20 గం.లకు అక్కన్న పేట్ మండలం లో అంతక్క పేట్ నుండి గుబ్బడి వరకు నిర్మించ బోయే పంచాయితీ రాజ్ రోడ్డుకు శంఖు స్థాపన చేస్తారు. సాయంత్రం 4.45 గం.లకు హుస్నాబాద్ మండలం పందిల్ల లో పల్లె దవాఖాన ను ప్రారంభిస్తారు. సాయంత్రం 5.15 గం.లకు హుస్నాబాద్ మండలం రాముల పల్లె లో గ్రామ పంచాయితీ భవనం, వాటర్ ట్యాంకు ను ప్రారంభిస్తారు. సాయంత్రం 6.00 గం.లకు హుస్నాబాద్ మండలం వంగ రామయ్య పల్లె లో గ్రామ పంచాయితీ భవనం, వాటర్ ట్యాంకు ను ప్రారంభిస్తారు.

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు)**
చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాగిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇందుర్తి గ్రామ ఉపసర్పంచ్ తోట సతీష్, బి అర్ ఎస్వీ నియోజక వర్గ కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి, వార్డు సభ్యులు సుదగొని శ్రీనివాస్ నవాబుపేట గ్రామానికి చెందిన కాశపాక శంకర్ లను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బొడిగ పరుశురాములు, అందె సురేష్, నరేందర్ సింగ్ బోయిని వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన అధికారుల సంఘం ఎన్నికలు




**పెద్దపల్లి :రామగిరిబీ (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**
రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ లోని పోలింగ్ కేంద్రం నందు సింగరేణి బ్రాంచ్ కమిటీకి మరియు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కమిటీలకు నిర్వహించిన ఎన్నికలలో ఏరియాలో పని చేస్తున్న అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలో మొత్తం 221 మంది అధికారులు ఉండగా 198 మంది అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు.బ్రాంచ్ కమిటీలో మొత్తం 8 పదవులు ఉండగా 39 మంది, అదేవిధంగా ఏరియా కమిటీ లో 8 పదవులు ఉండగా 17 మంది పోటీ పడ్డారని అన్నారు. దీనిలో ఏరియా కమిటీలోని కోశాధికారి పదవికి ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత ముఖ్య ఎన్నికల అధికారి ఫలితాలు వెల్లడిస్తారని తెలియజేశారు.




# సీతారాంపూర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు)** చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామం లో 20 లక్షలతో నిర్మించిన సీతారాంపూర్ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడం జరిగింది మరియు సీతారాంపూర్ నుండి పర్లపెల్లి వరకు రోడ్డు పనులకు శకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోలీ బాపిరెడ్డి పంచాయతీ కార్యదర్శి. ఎంపీపీ వినీత శ్రీనివాస్ రెడ్డి. వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి. ప్రజా ప్రతినిధులు అధికారులు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తెలు వెంకన్న. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోగురి మురారి రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అభిమానులు జడ్పీ ఫ్లోర్ లీడర్ గికూరి రవీందర్. జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ నేత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవా అనంతరం. గ్రామస్తులకు భోజన వసతి కల్పించారు స్థానిక సర్పంచ్ గోలి బాపురెడ్డి.. ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు





## చిగురు మామిడి మండలంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు)** చిగురు మామిడి మండలం చిన్న ములుకనూరు లో యాదవ సంఘ కమ్యూనిటీ భవనానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .. చిగురు మామిడి మండలం రామంచ నుండి ముదిమానిక్యం వరకు నిర్మించబోయే పంచాయితీ రాజ్ రోడ్డుకు శంఖు స్థాపన చేసిన మంత్రి పొన్నం.. చిగురు మామిడి మండలం గునుకుల పల్లె గ్రామం లో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం .ఇందుర్తి నుండి ఓగులాపుర్ చిగురు మామిడి మండలం వరకు కోటి 60 లక్షలతో నిర్మించబోయే పంచాయితీ రాజ్ రోడ్డుకు శంఖు స్థాపన చేసిన చిగురు మామిడి మండలం ఇందుర్తి లో పల్లె దవాఖాన భవనం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ .



# అద్దె భవనాల నుండి పక్క భవనాల కల్పన కోసం అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## - రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**కరీంనగర్: (జనవాహిణి జిల్లా బ్యూరో భానుబాబు )** రాష్ట్రంలో సుమారు 850 పై చిలుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ నూతన గురుకులాలను అద్దె భవనాల నుండి పక్క భవనాల కల్పన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,గిరిజన శాఖ సంక్షేమ మంత్రి సీతక్క,ఉన్నతాధికారులతో శనివారం రోజున సమీక్ష సమావేశాన్ని నిర్వహించి నూతన భవనాల కోసం భూపరిశీలన భవనాల కోసం అంచన విలువలు తెలుపాలని అధికారులకు ఆదేశించడాన్ని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత గత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ నిరుపేద విద్యార్థిని,విద్యార్థుల కోసం ఎనిమిది వందల పైచిలుకు నూతన గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం, మెరుగైన వైద్యం, అందిస్తూ అద్దె భవనాలలో విద్యను అందించారు.కానీ తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక గత డిసెంబర్ 8 న మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్లో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరు యాదయ్య అద్దె భవనాల్లో విద్యను ఆబ్యసిస్తున్నటువంటి విద్యార్థుల అనేక సమస్యలపై ఫిర్యాదు చేయగా,సానుకూలంగా స్పందించిన నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెను వెంటనే సంబంధిత మంత్రులు,అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు అద్దె భవనాల నుండి పక్క భవనాల కోసం భూపరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.అదే విధంగా గత డిసెంబర్ 29వ తేదీన గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర కమిటి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ఫిర్యాదు చేయగా సంక్రాంతి సెలవులకు ముందు ఐదు నెలల గాను మూడు నెలల బిల్లులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,శాఖ మంత్రులకు,ఆయా గురుకులాల కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల (ప్రభు) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన గురుకులాలలో చదువుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ నిరుపేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనాల్లో ఇరుకు గదులలో ఒకే క్లాసు రూమ్ ఒకే డార్మెంటల్లో చదువుకుంటూ నానా ఇబ్బందులు పడుతున్నారని, ఆడుకోవడానికి ఆట స్థలాలు లేక అనేక శారీరక సమస్యలకు మానసిక సమస్యలకు గురి అవుతూన్నారని వ్యక్తం చేశారు. వెంటనే అద్దె భవనాలలో విద్యార్థిని విద్యార్థులకు పక్క భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలని విద్యార్థిని విద్యార్థులకు కావలసిన మెరుగైన మౌలిక సదుపాయాలను వెను వెంటనే అమలుపరచాలని తెలిపారు.గురుకులాలలో క్యాటరింగ్,ప్రొవిజన్స్ మటన్,చికెన్,కోడిగుడ్లు,ఫ్రూట్స్ కూరగాయలు తదితర కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్నటువంటి రెండు నెలల బిల్లులను వెంటనే విడుదల చేసి పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జీ దార మధు,రాష్ట్ర సెక్యూరిటి పోర్స్ కన్వీనర్ డి ఎస్ నందం,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీడి వెంకట్ స్వామి,ఉపాధ్యక్షులు సంగుపట్ల మల్లేశ్,పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్,పేరెంట్స్ అంబాల రాజేందర్,జిల్లెల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత..

### - ఒడిశా నుండి హైదరాబాద్ కి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి**

మణుగూరులో ఆబ్కారీ అధికారులు నమ్మదగిన సమాచారం తో ఒడిశా రాష్టం మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని చాకచక్యంగా పట్టుకున్నారు... పట్టుకున్న గంజాయి విలువ సుమారు 11 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.. తెలంగాణ యువత గంజాయి మత్తులో పడి పక్క రాష్టం నుండి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారని ఆబ్కారీ అధికారులు అన్నారు... అనంతరం గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కార్ ని సీజ్ చేస్తామని అన్నారు...

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

### - ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో తుంబూరు దయాకర్ రెడ్డి...




**ఖమ్మం జిల్లా జనవహిణి ప్రతినిధిఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్య ఇస్తుందని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ఎస్ఎస్) విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గా హారిక నాయుడు ఎంపికైన సందర్భంగా. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు అండగా నిలిచేందుకు, వారి హక్కుల పరిరక్షణకు ఇదోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ, వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కరెంట్ షాకుతో బాలుడు మృతి



**(దిలీప్ హుస్నాబాద్ రిపోర్టర్ )** మారుతీ నగర్, డిపో వెనుక, హుస్నాబాద్ నివాసుడు సయ్యద్ సంశీర్, 35 సం లు గారి కుమారుడు సయ్యద్ సాదిక్ అన్వార్, 06 సం లు మధ్యాహ్నం సమయంలో వారి ఇంటిపైన ఇనుప టేప్ తో ఆడుకుంటుండగా వారి ఇంటి వెనుకాల నుండి వెళ్తున్న 11%ఖఎ% కరెంటు వైర్ కు అట్టి ఇనుప టేప్ తగిలి కరెంటు షాక్ తో అక్కడిక్కడే చనిపోయాడు. ఇట్టి విషయం పై కుమారుడి తండ్రి ఇచ్చిన దరఖాస్తు పై పోలీసులు కేస్ నమోదు చేశారు

# ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే



**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 28** గండీడు మండల కేంద్రంలోని సర్కిల్ పెట్ గ్రామంలో జిపి బిల్డింగుకు శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కూడా ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు అందరూ బాగుండాలని వైద్య%శీ%అందరికీ అందుబాటులో ఉంటుందని దీ%శీ%న్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కూడా స్థానిక ఎమ్మెల్యే వివరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు కేయం నారాయణ డి సిసిబిబ్యాంక్ మాజీ చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు మరియు డిసిసిబి చైర్మన్ కమతం శ్రీనివాసరెడ్డి మరియు గిరిధర్ రెడ్డి మాజీ ఎంపీపీ శాంతి రంగయ్య మరియు మండల వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ మండల ఎంపీడీవో శంకర్ నాయక్ వివిధ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

### - కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించిన బిఆర్ఎస్ మండల పార్టీ కార్యవర్గం

### - జడ్పీటీసీ నోరు అదుపులో పెట్టుకోవాలన్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య



**కరీంనగర్:(జనవాహిణి బ్యూరో భానుబాబు )**

చిగురుమామిడి :శనివారం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు మీద చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని చిగురుమామిడి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య అన్నారు.ఈరోజు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యవర్గంతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక చిగురుమామిడి జడ్పీటీసీ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి మండల కార్యవర్గం హెచ్చరించింది.జడ్పీటీసీ తన మూలాలను మర్చిపోయి మాట్లాడుతున్నారు అన్నారు. తనకి దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేసారు.దాదాపు తొమ్మిదేళ్లు ఈ నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వాలిపోయి సమస్యల పరిష్కారనికి కృషి చేసిన మంచి మనసు గల్ల మనిషిని విమర్శించే స్థాయి జడ్పీటీసీ కి లేదన్నారు.గతంలో కన్న తల్లి లాంటి తాను పనిచేసిన పార్టీ నీ వదిలి తన స్వలాభం కోసం అధికార పార్టీ లోకి వెళ్లి కన్నతల్లి లాంటి పార్టీ మీద బురదజల్లి పోతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.జడ్పీటీసీ గారు తన పరిధి దాటి మాట్లాడితే ప్రజలు తగిన రితిలో బుద్ది చెబుతారు అన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు పెసరు రాజేశం,జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు సాంబారి కొమురయ్య, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ముక్కెర సదానందం,ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,నాయకులు గీట్ల తిరుపతి రెడ్డి, సన్నీళ్ల మల్లేశం, కూనచ్చుల మహేందర్,ఏనుగుల రవీందర్ రెడ్డి,కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్



**(జనవాహిని హుస్నాబాద్ ప్రతినిధి టీ. రాజేందర్)** ఆదివారం బస్వాపూర్, ఆరెపల్లి వద్ద కొనసాగుతున్న ఎల్కతుర్తి - సిద్దిపేట (%చీఎ765 ఐ+%) నాలుగు లైన్ల పనులు, బ్రిడ్జి పనులనుగుండారెడ్డిపల్లె నుండి ముత్తన్నపేట మీదుగా బస్వాపూర్ వరకు కేంద్ర నిధులతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను మరియు కోహెడ మండలంలోని తంగళ్ళపల్లిలో నిధులతో చేపడుతున్న శనిగరం - సుందరగిరి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడం జరిగింది.రోడ్డు పనులు సరిగ్గా చేయడం లేదని, ప్రతిరోజు దుమ్ముతో నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని స్థానికులు అధికారులపై, కాంట్రాక్టర్లపై ఫిర్యాదు చేయగా, ప్రజలకు ఇంత ఇబ్బందులు కలుగుతుంటే, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారిని ప్రశ్నించనబిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ గారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ..మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గారు.

# ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి





## - జనవరి 31న ఆర్టీసీ కార్మికులకు శుభవార్త తెలియజేస్తాం

## మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీకి పూర్వ వైభవం

## కరీంనగర్, ఖమ్మం రీజియన్ కు చెందిన 45 మందికి కారుణ్య నియామక పత్రాలు ప్రధానం

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



(జనవాహిణి కరీంనగర్ బ్యూరో భానుబాబు ) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ లక్షలాదిమంది ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తుందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆదివారం ఆర్టీసీ కరీంనగర్ డిపో-2 లో నిర్వహించిన కరీంనగర్,ఖమ్మం రీజియన్ కు చెందిన ఉద్యోగుల కారుణ్య నియామక పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని 45 మందికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో డిసెంబర్ 9 నుండి మహిళలందరికీ బస్సులలో ఉచితంగా ప్రయాణంతో బస్సులన్ని కిక్కిరిసి ప్రయాణంతో ఆర్టీసీ పూర్వ వైభవం వచ్చిందని ప్రయాణికుల సౌకర్యం కోసం సమర్ధవంతంగా పనిచేస్తున్న కార్మికులందరికీ అభినందించారు. మహాలక్ష్మి పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి బస్సులు, ఉద్యోగుల సంఖ్య పెంచేందుకు, కొత్త కొత్త రూట్స్ ఏర్పాటుచేసి ప్రయాణికులను సురక్షితంగా చేరవేయడానికి వెయ్యి బస్సులను కొనుగోలు చేయడం, నూతనంగా 3వేల మంది ఉద్యోగుల నియమించేందుకు చర్యలు చేపట్టి అందరి సహకారంతో ఆర్టీసీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ప్రైవేట్ అద్దె బస్సులు భాగస్వాములైనందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్మికుల చిన్న చిన్న సమస్యలకు మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అన్నారు. ఆర్టీసీలోని 43 వేల మంది ఉద్యోగులు నిబద్ధత, క్రమశిక్షణతో పని చేస్తూ లక్షలాదిమంది ప్రయాణికులకు కిలోమీటర్లు ప్రయాణించి ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని అన్నారు. కొత్త బస్సులు, సిబ్బంది నియామకాలు త్వరలో చేపట్టను అంటూ తెలిపారు. ఆర్టీసీలో సంస్కరణల కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలకు త్వరలో పరిష్కారం చేయనున్నట్లు, జనవరి 31న ఆర్టీసీ కార్మికులకు మంచి శుభవార్త తెలియజేయునన్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం 45 మందికీ కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.రఘునందన్ రావు, ఈడి అడ్మిన్ ఎస్ కృష్ణ కాంత్, కరీంనగర్ ఆర్ఎం ఎన్. సూచరిత, డిప్యూటీ ఆర్ ఎం లు భూపతి రెడ్డి, సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ విలాస్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య సెక్యూరిటీ ఆఫీసర్ బాపూరావు డీవీఎంలు, డిపో మేనేజర్లు, ఉద్యోగులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# దావా ప్రకాష్ ని పరామర్శించిన కోసూరి. శ్రీనివాసరావు



ఖమ్మం బ్యూరో జన వాహిని న్యూస్

కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామానికి చెందిన దావా ప్రకాష్ ఇటీవల యాక్సిడెంట్లో గాయాలుగా ఖమ్మం సంకల్ప హాస్పిటల్ లో వైద్యం జరుగుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్తితినీ తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనకంచి మోషే, కావూరి శ్రీనివాస రావు, పెరీక రామారావు, గొరపుడి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గృహకల్ప ప్లాట్లను అర్హులైన పేదలకు పంచాలి తెలుగుదేశం పార్టీ డిమాండ్



ఖమ్మం బ్యూరో జన వాహిని న్యూస్

ప్రభుత్వం మున్నేరు నది ఒడ్డున రాజీవ్ గృహకల్ప పేరుతో నిర్మించిన 32 బ్లాకులలోని 2800 అపార్ట్ మెంట్ ప్లాట్లను గత పది సంవత్సరాలుగా ప్రజలకు పంచకుండా ఖాళీగా వుంచటాన్ని తెలుగుదేశం పార్టీ తప్పుపడుతూ అర్హులైన పేదలకు ఉచితంగా పంచాలని డిమాండ్ చేస్తున్నది. అనేక ప్రజాకర్షణ పథకాలకొరుకు వెంపర్లాడిన గత ప్రభుత్వం , మరేవో పతాకాల కొరకు అన్వేషిస్తున్న ప్రస్థుత ప్రభుత్వం , ప్రజా ధనంతో నిర్మించిన ఇట్టి నివాస గృహాలను, ఎందుకు పేదలకు పంచలేదో చెప్పాలని గత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తక్షణమే పేదలకు పంచాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఉపయోగం లో లేక శిధిలావస్తుకు చేరుతున్న ఇట్టి గృహాలను తెలుగుదేశం పార్టీ బృందం పరిశీలించినది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీజిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ ,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు , నాయకులు మాజీ సింగిల్ విండోచైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ చావా రామారావు , నాయకులు , పాలడుగు క్రిష్ణప్రసాద్ , పద్మనాబుల నారాయణరావు , కర్నాటి అశ్వనీకుమార్ చావా అజయ్ , దొడ్డా క్రిష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మండల కేంద్రంలో వితంతువులకు వికలాంగులకు బాలవికాస ఆధ్వర్యంలో బాలక్క గారు వితంతువులకు చీర టవల్తో వితంతువులను గౌరవించడం జరిగింది





సిద్దిపేట:హుస్నాబాద్ ( జనవాహిణి ప్రతినిధి ) హుస్నాబాద్ మండల కేంద్రంలో వితంతువులకు వికలాంగులకు బాలవికాస ఆధ్వర్యంలో బాలక్క గారు వితంతువులకు చీర టవల్తో వితంతువులను గౌరవించడం జరిగింది వికలాంగులకు బ్యాగు నోటుబుక్కు పెన్నులు వాటర్ బాటిల్ సబ్బులు నూనె ప్యాకెట్ పప్పులు నిత్యవసర సరుకులు తో కూడిన కిట్టును పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం బాలవికాస ఆధ్వర్యంలో బాలక్క గారు తెలంగాణ వాస్తవ్యులు అయినందున కెనడా లో ఉండి లండన్ లో స్థిరపడ్డా కూడా నా ప్రాంత ప్రజలకు ఏదో చేయాలని గ్రామాలలో వాటర్ ప్లాంట్లైతేనేమి వికలాంగులకు వారికి కావలసిన నిత్యవసర సరుకులతో పాటు వితంతువులకు మనోధైర్యాన్ని నింపుతూ సమాజ సేవకు ఎంతో తోడ్పడుతున్న బాలవికాస బాలక్క గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ బాలక్క గారు మాధవసేవే మానవసేవగా గుర్తించి మా కోసం ఎన్ని చేస్తున్న బాలక్క ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగా ఉండాలని వికలాంగులు వితంతువులు వారిని ఆశీర్వదించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో బాలవికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి గారు హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత గారు వైస్ చైర్మన్ అనిత గారు ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ గారు బాలవికాస వాటర్ ఫెడరేషన్ మెంబర్ బంక చందు గారు వెన్న రాజుగారు మాడిశెట్టి శ్రీధర్ బాలవికాసాలో ఉన్న కోఆర్డినేటర్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న వారు కూడా పాల్గొనడం జరిగింది.

# ప్రథమ స్థానంలోత్రివేణి చెకుముకి టాలెంట్ టెస్ట్

ఖమ్మం బ్యూరో (జన వాహిని న్యూస్

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.పదో తరగతి చెందిన వి.ఎస్.ఎస్ లక్ష్మి తొమ్మిదవ తరగతికి చెందిన మన్విత ఎనిమిదో తరగతికి చెందిన హరిచందన లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి చెట్టుకి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు రికాబ్ బజార్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

జన వాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 28

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా నంచర్ల గ్రామంలో ఈరోజు సిసి రోడ్ల కు శంకుస్థాపన చేసిన పరిగి ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి .రామ్మోహన్ రెడ్డి ఇట్టిపనులకు 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు చేయడం జరుగుతుందన్నారు ఇంకేమైనా అభివృద్ధి కార్యక్రమాలు కావాలంటే స్థానిక నాయకుల ద్వారా తప్పకుండా ప్రతి పనిని ముందుండి చేయిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు తదనంతరం గ్రామ%శీ%లో ఉ%శీ%డే జిల్లా పరిషత్ పాఠశాల కొత్త బిల్డింగ్ ని ప్రారంభించడం అక్కడ ఉండే ఉపాధ్యాయులని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే ఉపాధి ప్రతి ఒక్కరూ విద్య నీ అభ్యసించాలని ప్రతి గ్రామంలో తండాలలో గాని ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకోవాలని సూచించారు మన ప్రభుత్వం పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ముఖ్యంగా విద్య పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి ప్రతి విద్యార్థి మంచి చదువుతోపాటు ఆరోగ్యాన్ని కూడా అభివృద్ధి చెందించుకోవాలని ఇట్టి పాఠశాల కేవలం విద్యార్థుల కొరకే కాబట్టిఇంకెన్నో పాఠశాలలు కూడా కట్టించడం జరుగుతుంది సుమారు ఈ పాఠశాల ఖర్చు ఒక కొట్టి 50 లక్షల డబ్బులతో నిర్మించడం జరిగింది కావున ఇక్కడ విద్యార్థినీలు కూడా ఉన్నారు కాబట్టి బాత్రూములు ఇంకేమైనా సదుపాయాలు ఉంటే తక్షణమే మంజూరు చేస్తానని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యార్థులలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు మరియు ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సెక్రటరీలు మరియు ఆయా గ్రామాల సర్పంచులు యువజన నాయకులు అలాగే డి సి సి బ్యాంక్ చైర్మన్ కమతం శ్రీనివాసరెడ్డి మరియు మాజీ చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి మరియు ప్రదీప్ రెడ్డి .కోఆప్షన్ నెంబర్లు ఉపాధ్యాయులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మరియు ఉపాధ్యాయుల క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది








# యాదాద్రిపై ఫోకస్ పెట్టురి...

# ఓ మంత్రి వర్యా..?

## - భక్తులకు వివక్ష,ఉద్యోగులకు పెద్దపీట
## - తూర్పు రాజగోపురం ప్రవేశాలపై విమర్శలు
## - అధికారుల అండదండలతో ఒకే చోట విధులు
## - దశాబ్దాలుగా ఇక్కడే,గోశాలకు బదిలీలు చేయరా



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి / 28 / జన వాహిని న్యూస్

అయ్యా మంత్రి వర్యా.. తెలంగాణ తిరుమల తిరుపతి యాదాద్రి వైపుగా ఓ మారు ఫోకస్ పెట్టండి.. అంటూ భక్తులు కోరుతున్నారు. యాదాద్రి కొండపైన ప్రధాన ఆలయం తూర్పు రాజగోపురం వద్ద దేవస్థానం వారి ఆగడాలు.. భక్తులకు తలనొప్పులుగా మారుతున్నాయి.. అంటూ భక్తులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. తూర్పు రాజగోపురం వద్ద భక్తులపై వివక్ష ఎదురవుతుందనేది భక్తుల ప్రధాన ఆరోపణ. ఇక్కడ దేవస్థానం అధికారులకు తెలిసిన వారు వస్తే నేరుగా ఆలయంలోకి ప్రవేశాలు.. ఉద్యోగులకు తెలిసిన భక్తులు వస్తే సంబంధిత ఉద్యోగితో ఫోన్ చేయించాలి. సిబ్బందికి తెలిసిన వాళ్ళు వస్తే వారికి ఉచిత ప్రవేశాలతో పాటు ప్రధాన ఆలయంలో పలు రకాల మర్యాదల అంటూ భక్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో ఓ దేవస్థానం అధికారి సిఫారసు చేసిన భక్తులను దైవదర్శనర్థం ఆలయంలోకి పంపించేందుకు తూర్పు రాజగోపురం వద్దకు ఓ నాయకుడు తూర్పు రాజగోపురం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సిబ్బందిని సంప్రదించగా ఆ సిబ్బంది ఈ విధంగా స్పందించడం పట్ల ఫోన్ కాల్ ద్వారా స్లిపు రాసుకొని వచ్చారా..? అని ప్రశ్నించారు. అందుకు నాయకుడు ప్రతిగా..అందరిని అలాగే పంపిస్తున్నారా..? అని నాయకుడు ప్రశ్నించారు. మీరు మాపై వార్తలు రాస్తున్నారు కదా..? అని చెప్పారు. అందుకు ఆ నాయకుడు ప్రతిగా అది నేను కాదు కదా..? అన్నారు. దానికి ఆలయ సిబ్బంది స్పందిస్తూ మీ వారే కదా మాపై వార్తలు రాస్తున్నది.. అనడంతో.. మీ అధికారి వీరిని దర్శనార్థం పంపించడం జరుగుతుంది. పంపిస్తే లోపలికి పంపించు.. లేకపోతే వదిలేయ్.. అంటూ.. మిమ్మల్ని ఏ అధికారి పంపించారంటూ..? అని భక్తులను ఆ నాయకుడు ప్రశ్నించగా.. ఆ అధికారి పేరును భక్తులు తెలపడంతో సిబ్బంది అవునా..అంటే ఆసారు చెప్పారా..? అయితే.. పంపిస్తాను. అంటూ సమాధానమిచ్చారని తెలిసింది. అంటే.. తూర్పు రాజగోపురం వద్ద అధికారులు , ఉద్యోగులు సిబ్బందికి తెలిసిన వారికి మాత్రమే ప్రవేశాలా..? ఈ తెలిసినవారే వీఐపీలు , వివిఐపిలా..? తూర్పు రాజగోపురం నుండి ఆలయంలోకి భక్తులు ప్రవేశించాలంటే.. వివక్ష ఎందుకు..? దేవుడు అందరివాడు కాదా..? అధికారులకు , ఉద్యోగులకు సిబ్బందికి ప్రత్యేక ప్రవేశాలు ఉంటాయని ఏ నియమనిబంధనలు చెబుతున్నాయి..? దేవాదాయ , ధర్మాదాయ శాఖలోని ఏ చట్టం , ఏ జీవోలు వెసులుబాటు కల్పిస్తున్నాయి..? అని అధికార యంత్రాంగాన్ని భక్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

**కొందరు దశాబ్దకాలంగా..**

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదాద్రిలో తూర్పు రాజగోపురం వద్ద విధుల నిర్వహణ కేవలం కొందరే కొన్ని దశాబ్దాలుగా విధులను నిర్వర్తిస్తునరనేది గమనిస్తూ వస్తున్న స్థానికులు.. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులనే మారుస్తూ.. పర్మినెంట్ ఉద్యోగులను మాత్రం దశాబ్దాలుగా కొనసాగిస్తూ.. అధికారులు ఇతర ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దేవస్థానంలోని పర్మినెంట్ ఉద్యోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమపై వివక్ష చూపుతున్నారని , అధికారులతో లోపాయికారి ఒప్పందాలు ఉన్నవాళ్లే తూర్పు రాజగోపురం వద్ద విధులో ఉంటున్నారని , వారిని మరోచోటకు బదిలీ చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తోటి ఉద్యోగులు. తూర్పు రాజగోపురం అంటే.. అన్ని రకాలుగా ప్రయోజనాలు ఓవైపు సంపన్నులతో పరిచయాలు , మరోవైపు పలు విభాగాల అధికారులతో సంబంధాలు , మరోవైపు లోపాయికారి విషయాలు కూడా ఉంటాయనేది ఇటు ఉద్యోగులు , ఆటో స్థానికులు ఉదాహరణలతో సహా వివరిస్తున్నారు. ఒక అటెండర్ స్థాయి ఉద్యోగి గత రెండు దశాబ్దాలుగా ప్రధాన ఆలయం వద్ద విధులను నిర్వహిస్తున్నారంటే.. ఆ అటెండర్ కు అధికారుల నుండి ఎంత అండ దండలు ఉన్నాయో..? ఆయన ద్వారా అధికారులకు ఏమేమి ప్రయోజనాలు అందుతున్నాయో... అంటూ సహచర ఉద్యోగులు వేలెత్తి చూపుతున్నారు. అదే అటెండర్ స్థాయి ఉద్యోగి గోశాలలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగాలకు కనీసం ఇతర ప్రాంతాలకు కూడా బదిలీలు చేయడం లేదని సహచర ఉద్యోగులు వివరిస్తున్నారు.

**అయ్యా మంత్రి వర్యా..**

తెలంగాణ దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి వర్యా.. మీరు యాదాద్రి పుణ్యక్షేత్రం వైపు ఫోకస్ పెట్టి.. ఇక్కడి ఉద్యోగులకు గత దశాబ్ద కాలంగా క్రింది స్థాయి ఉద్యోగులకు చూపుతున్న వివక్షను నివారించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. తూర్పు రాజగోపురం వద్ద లేదంటే , ప్రత్యేక దర్శనం వద్ద విధులను గత దశాబ్ద కాలంగా నిర్వర్తించే ఉద్యోగులను గోశాలకు బదిలీ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కొందరు అటెండర్ స్థాయి ఉద్యోగులను బదిలీ చేసిన అధికారులు , తూర్పు రాజగోపురం , ప్రత్యేక దర్శనం వద్ద విధులను నిర్వర్తించే ఓ అటెండర్ స్థాయి ఉద్యోగిని మాత్రం ఇప్పటివరకు గోశాలకు బదిలీ చేయలేదని , మంత్రి స్పందించి యాదాద్రి దేవస్థానం ఉద్యోగులను బదిలీలలో ప్రక్షాళన చేయాలని వివక్షకు గురవుతున్న ఉద్యోగులు , స్థానికులు కోరుతున్నారు. మరి మంత్రి కొండా సురేఖ అతి త్వరలోనే యాదాద్రి పుణ్యక్షేత్రానికి వస్తున్నట్లు చర్చ మొదలైంది. మరి మంత్రి వచ్చి ఏవిధమైన చర్యలు తీసుకుంటారో.. సూచనలు చేస్తారో.. వేచి చూడాలి.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నికైన మల్లు రవికి ఎమ్మెల్యే మెగారెడ్డి ఘనసన్మానం



జన వాహిని న్యూస్ వనపర్తి జిల్లా (ప్రతినిధి)

వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేతుడి మెగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికై మాజీ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి ఆదివారం ప్రమాణ స్వీకారం చేపట్టిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి హార్దిక అభినందనలు తెలియజేయడంజరిగిందని, ఆదివారం ఢిల్లీ కేంద్రంగా చేపట్టిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఎమ్మెల్యే ఢిల్లీకి ఎంపికైన ప్రత్యేక ప్రతినిధికి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని ఆయనను కోరారు,ఈ సందర్భంగా మల్లు రవికి పుష్పగుచ్చం, అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీవివేకవర్ధిని విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక

కేసముద్రం,జనవరి 27, జన వాహిని న్యూస్



మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.శనివారం కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు 28/40 మార్కులతో బీరెల్లి ఓం సాయి, సయ్యద్ హర్షియా, చెరుకు హర్షిని లు ఇంగ్లీష్ మీడియం విభాగం లో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 3న మహబూబాబాద్ లో జరిగే జిల్లా స్థాయి పరీక్షలో పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్ర నరేష్,గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి టీఎస్ యుటిఎఫ్

### - తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని...

చింతకాని జన వాహిని న్యూస్, జనవరి 28 చింతకాని మండల శాఖ పదవ మహాసభ.యూటీఎఫ్ భవన్లో ఆదివారం జరిగిన మహాసభలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలుచావా దుర్గ భవాని పాల్గొని ఆమె మాట్లాడుతూ విద్యా రంగంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేయాలని, పదోన్నతులు బదిలీలు విషయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ,సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు విషయాలపై తెలంగాణ నూతన ప్రభుత్వం ఈ సమస్యను తీర్చాలని కోరారు ఈ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల ప్రక్రియ అనంతరం సభ్యులు అందరూ కలిసి అధ్యక్షులుగా తోటకూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఉదారపు నాగేశ్వరావు ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా మందడపు రామనరసింహారావు మన్నేపల్లి




విజయలక్ష్మికోశాధికారిగా కారుమంచి జయకర్కార్యదర్శులుగా భాగ్య ,సుధాకర్ రావు ,రమణ ,నరసింహారావు, వాసు, విజయలక్ష్మిమండల ఆడిటర్ గా తలగాని వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తోటకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు సహకరిస్తూ ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు నూతన కమిటీ పక్షాన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు....

## వీర్నపల్లి, గర్జనపల్లి రహదారిలో వాహన తనిఖీలు చేపట్టిన ఎస్సై

### - వాహనదారులు హెల్మెట్ ధరించి సంబంధిత పత్రాలు వెంట ఉండాలి

రాజన్న సిరిసిల్ల (జన వాహిని న్యూస్ తెలంగాణ విర్నపల్లి మండలం తో పాటు గర్జనపల్లి రహదారిలో మండల ఎస్సై రమేష్ వాహన తనిఖీలను చేపట్టారు. అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ.... వాహనదారులందరూ హెల్మెట్ ధరించవలెను అని సంబంధిత వాహన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉండాలని సూచించారు. అదేవిదంగా వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రతి వాహనాలకు నెంబర్ ప్లేట్ సరిగా లేకున్నా తప్పుడు నెంబర్ ప్లేట్లు వాడిన అట్టి వాహన యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునాని హేచ్చరించారు.రోడ్డు ప్రమాదాలను నివారించుటలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించి పోలీసు వారికి సహకరించాలని వీర్నపల్లి మండల ఎస్సై రమేష్ సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుల్ రియాజ్, కార్తీక్ పాల్గొన్నారు.



జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం



## అఘోర లుక్‌లో విశ్వక్‌సేన్..

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్ఠాత్మకంగా నటిస్తున్న చిత్రం గామి. అప్పుడెప్పుడో ఈ సినిమాను విశ్వక్‌సేన్ అనౌన్స్ చేశాడు. విద్యాధర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా నిజానికి ఎప్పుడో రిలీజ్ కావాల్సింది. కానీ అనుకోని కారణాల వల్ల ఈ సినిమా సమయానికి కంప్లీట్ కాలేదు. దీంతో గత ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కావాల్సిన గామి వాయిదా పడుతూ వచ్చింది. ఈ సినిమాను ప్రకటించి ఏడాదికి పైగా అయిపోతున్నా.. మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ రిలీజ్ తప్ప ఒక్క అప్‌డేట్ కూడా రాలేదు. పైగా విశ్వక్‌సేన్ కూడా వేరే సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ సినిమా అటకెక్కినట్లే అని అంతా అనుకున్నారు. దీంతో అసలు ఈ సినిమా వస్తుందా? లేదా? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇలాంటి టైమ్‌లో గామి నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది.

గామి సినిమాను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లుగా యూవీ క్రియేషన్స్ అనౌన్స్ చేసింది. ఈ మేరకు మూవీ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఇందులో అఘోరాగా ఉన్న విశ్వక్‌సేన్‌ను టచ్ చేసేందుకు చాలామంది చేతులు వేస్తున్నట్లుగా ఉంది. ఈ పోస్టర్‌గా తగ్గట్టుగా ఉన్న క్యాప్షన్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. అతని అతి పెద్ద భయం మానవ స్పర్శ.. అతని గాఢమైన కోరిక కూడా మానవ స్పర్శే అంటూ ఉన్న క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీని కలిగిస్తుంది.

## చెట్టుగా చేయమన్నా ఓకే అనేదాన్ని!

టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ఎందరో తారల్లో తాప్సీ పన్ను ఒకరు. వరుస అవకాశాలతో ఆమె బిజీ అయిపోయింది. తాప్సీ బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ తాజా సినిమా 'డంకీ'లో అద్భుతంగా నటించి విమర్శకుల మెప్పు అందుకుంది. కెరీర్‌లో తారాపథంలో దూసుకుపోతున్న తాప్సీ పంచుకున్న సంగతులు ఇవి

దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీని విపరీతంగా అభిమానిస్తాను. ఆయన సినిమాలంటే పిచ్చి. షారుఖ్‌ఖాన్, రాజ్‌కుమార్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిశాక.. ఎప్పుడెప్పుడు చూస్తానా అనుకున్నాను. ఓ రోజు ఆ సినిమాలో నేను నటిస్తున్నానన్న వార్తలు బీటౌన్‌లో వినిపించాయి. గాలి కబుర్లే అనుకున్నా, నాకు భలేగా అనిపించింది. ఆ ఆనందంలో ఉండగానే ఓ రోజు రాజ్‌కుమార్ ఫోన్ చేశారు. 'ఖాన్ సినిమాలో నువ్వున్నావన్న వార్తలు వినే ఉంటావుగా! అది నిజమే!! అధికారికంగా నీకు చెబుదామని ఫోన్ చేశాను. కథ విని ఓకే చెప్పుదువుగానీ' అన్నారు. నాకు ఓ నిమిషం నోట మాట రాలేదు. వెంటనే తేరుకొని 'మీ సినిమాలో చెట్టు పాత్ర పోషించమని చెప్పినా.. నాకు ఓకే' అని చెప్పా.





## అసభ్యకరంగా లేకుంటే అలాంటి సీన్లు చేయడానికి సిద్ధమే: మీనాక్షి చౌదరి

'ఇచ్చట వాహనములు నిలుపరాదు' అంటూ టాలీవుడ్‌కు పరిచయమైన హర్యానా అందం.. మీనాక్షి చౌదరి. ఆ తర్వాత 'ఖిలాడి'గా మాస్ మహారాజ రవితేజ సరసన ఆడిపాడింది. అడివి శేష్‌తో 'హిట్ 2' కొట్టేసింది. తాజాగా..'గుంటూరు కారం'లో సూపర్ స్టార్ మహేశ్‌బాబుతో తెరను పంచుకున్నది. అందచందాలతోపాటు అభినయాన్ని మేళవించి.. వరుస అవకాశాలను దక్కించుకుంటున్న 'మీనాక్షి' మనసులో మాటలు..

సూపర్‌స్టార్ మహేశ్‌బాబుతో నటించే అవకాశం వచ్చిందని తెలియగానే నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మొదటిరోజు మొదటి షాట్ కూడా ఆయనతోనే! చాలా టెన్షన్ పడ్డాను. నా భయాన్ని గమనించి.. టెన్షన్ పడొద్దనీ, కావాలంటే ఇంకొంత టైమ్ తీసుకోమని ధైర్యం చెప్పారు మహేశ్. ఆ మాటలే నాలో భయాన్ని పోగొట్టాయి. ఎంతోధైర్యం ఇచ్చాయి నాకోసం నేను కొన్ని నియమాలు పెట్టుకున్నా. అందులో ప్రధానమైంది.. నా కంఫర్ట్. స్క్రిప్ట్ ఏమాత్రం అసౌకర్యంగా అనిపించినా.. ముందే చెప్పేస్తాను. ఈ కారణంగా నేను పెద్దపెద్ద ప్రాజెక్టులను కూడా వదిలేసుకున్నాను.తెరపై ముద్దులకు సంబంధించి కూడా.. కొన్ని నియమాలు పాటిస్తా. స్క్రిప్ట్ డిమాండ్ చేసి, మరీ అసభ్యకరంగా లేకుంటే.. నేను సిద్ధమే! కానీ, కేవలం ముద్దు సీన్ల కోసమే అంటే.. నేను కచ్చితంగా వద్దని చెబుతాను.తెలుగు సినిమా పరిశ్రమ నా పట్ల చాలా ఆప్యాయత చూపుతున్నది. భాష ఏదైనా మంచి సినిమాలు చేయాలని నా కోరిక. అందుకోసమే ఆచితూచి ఎంచుకుంటున్నా. డబ్బు కంటే ముఖ్యంగా.. నేను చేసే పనికి ప్రశంసలతోపాటు గౌరవం దక్కాలని కోరుకుంటున్నా.

మహేశ్‌బాబు లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన చాలా మంచి వ్యక్తి.. ఎంతో ప్రత్యేకం కూడా! సెట్‌లో ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు. ఇక రవితేజ.. ఫైర్‌బ్రాండ్! తన కామెడీ టైమింగ్ అద్భుతం.